తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
4 డిసెంబర్ 2025

పేజీలు : 08

Follow :

## జాతీయ రహదారిపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ రూరల్,డిసెంబర్ 3 (జనం సాక్షి) :** జిల్లా పరిధిలో జాతీయ రహదారుల్లో ఏర్పడ్డ గుంతలను వెంటనే పూడ్చివేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రహదారుల మరమ్మత్తులపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాకాలం కురిసిన భారీ వర్షాలు,వరదల కారణంగా జిల్లా పరిధిలో పలు రహదారులు దెబ్బతిన్నాయని,వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని తెలిపారు. జాతీయ రహదారులపై ఏర్పడ్డ గుంతలను త్వరితగతిన పూడ్చాలని తెలిపారు.జిల్లాలో జాతీయ రహదారులు,రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని వివరించారు.ప్రజలు తమ నివాస ప్రాంతాలలో గాని, ఇతర ప్రాంతాలలో గాని రోడ్లపై గుంతలు, దెబ్బతిన్న రోడ్లు గుర్తిస్తే వెంటనే తాము రూపొందించిన క్యూఆర్ కోడ్ ద్వారా,ఆయా రోడ్లకు సంబంధించిన ఫోటోలను వివరాలతో సహా పంపాలని తెలిపారు.రోడ్ల మరమ్మతుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని వివరించారు. రోడ్ల మరమ్మత్తుల ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణాను అందుబాటులోకి తీసుకు రాగలుగుతామని తెలిపారు.దీని ద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జాతీయ రహదారి సంస్థ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు సుభాష్ బాబు,మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**రోడ్డు మరమ్మత్తు పనులు పకడ్బందీగా చేపట్టాలి**

నిర్మల్ పట్టణంలో చేపట్టిన రోడ్ల మరమ్మత్తుల పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్, అంబేద్కర్ చౌక్ సమీపంలో కొనసాగుతున్న రోడ్డు మరమ్మత్తుల పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో గత వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులను మిగితా 10లో

## కామన్ డైట్ మెనూ అమలు కావాలి



- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
- **బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ**

**నర్సంపేట డిసెంబర్ 3 (జనం సాక్షి) :** వసతి గృహాల్లో కామన్ డైట్ మెనూ అమలు కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహానికి సంబంధించిన విద్యార్థులు, సిబ్బంది వివరాలను, పలు రికార్డులు, వంటగది, మరుగుదొడ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెనూను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూపకారంగా రుచికరమైన నాణ్యమైన వేడి భోజనం అందించాలని అన్నారు. భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్స్ లో రాసి వేయాలని అన్నారు. కలెక్టర్ విద్యార్థులలో ప్రేరణ కలిగిస్తూ "మీరు సమాజానికి భవిష్యత్ నాయకులు. విద్య ద్వారానే జీవితం మారుతుందని, అవకాశాలు మీ ముందే ఉన్నాయి వాటిని పట్టుకోవాలి. కష్టపడి చదివితే మీ కుటుంబం, మీ గ్రామం, మీ జిల్లా గర్వపడేలా ఎదగగలరఅని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని సాధించే దిశగా ప్రతిరోజూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వమే అందిస్తున్న వసతి, భోజనం, స్కాలర్షిప్ వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. వసతి గృహ ఆవరణ పరిసరాలు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వసతి గృహ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి పుష్పలత వసతి, తహసీల్దార్,వార్డెన్ నాలుగో తరగతి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సబ్ స్టేషన్‌లో ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాటుకు చర్యలు

- **జనగాం ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సిహెచ్ సంపత్ రెడ్డి**



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 03 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో బుధవా రం ఎస్ఈ ఆపరేషన్ జనగాం టిజి ఎన్పిడిసిఎల్ సిహెచ్ సంపత్ రెడ్డి పర్యటించి 132/33కేవి, 33/11 కేవి విద్యుత్ ఉప కేంద్రాలతో పాటు, విద్యుత్ నియంత్రి కల మరమ్మతు కేంద్రం,నూతన డిఈ కార్యాలయం భవన సముదాయ నిర్మాణపనులను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ రాబోయే వేసవి లో నిరంతరాయ సరఫరాఇవ్వడానికి సిబ్బంది ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలని,అందులో భాగంగా ప్రతీ విద్యుత్ నియంత్రికల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి టాంగ్ టెస్టర్ ద్వారా రీడింగ్లను నమోదు చేసి సరఫరాలో హెచ్చు తగ్గులను సరిచే యాలన్నారు. సంబంధిత అధికారులు పట్టణ కేంద్రాల్లోని ఓవర్లోడ్ నియంత్రికలతో పాటు,మూడు వైర్ల లైన్ల వివరాలను అందించాలన్నారు,అదేవిధంగా విపత్కర సమయాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రతీ విద్యుత్ ఉప కేంద్రానికి ప్రత్యాన్మాయ సరఫరా అందుబాటులో ఉండే విధంగా 33 కేవి లైన్ల వివరాలను అందించాల న్నారు. విద్యుత్ నియంత్రికల మరమ్మతు కేంద్రాల్లో పర్యటించి వినియోగదారులకు ఇబ్బందిలేకుండా నియంత్రికలను ఎప్పటి కప్పుడు మరమ్మతులు చేసి తొందరగా అందిం చాలన్నారు. ఈసందర్భంగా నూతన డిఈ కార్యాలయ భవణ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగత పను లను పూర్తిచేయాలని సంబంధిత గుత్తేదారును మిగితా 10లో

## శాంతిఖని గని రక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలి

- **ఏఐటీయూసీ పిలుపు**




**బెల్లంపల్లి, డిసెంబర్ 3, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గనిని రక్షించుకోవడానికి కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటస్వామి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన శాంతిఖని గని భవిష్యతు విషయంపై ఏర్పాటు చేసిన అత్యవసర గేట్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిఖని గనిలో గత 28రోజుల నుండి బొగ్గు ఉత్పత్తి ఆగిపోయిందని అన్నారు. సింగరేణి కంపనీకి సిరులు అందించిన బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖనిగనిలో కొన్ని సంవత్సరాలుగా లాంగ్ వాల్ ప్రాజెక్టు పేరుతో పనులు ప్రారంభించారన్నారు. మొదట అండర్ గ్రౌండ్ లో టన్నల్ బెల్ట్ ఎరెక్షన్ యుద్ధప్రతిపాదిక మీద చేశారని, సింగరేణి యాజమాన్యం, అధికారులు ప్లానింగ్, ప్రాజెక్ట్ రిపోర్టు ప్రకారం పనులు నిర్వహించారా, లేదా అని ప్రశ్నించారు. మొదట ఎస్డిఎల్ యంత్రాలతో, రెండోవది ఏఎం-50తో, మూడోవది సీఎంఆర్ యంత్రాలతో చేసినా, ప్రాజెక్టులో ఏవి కూడా సక్సెస్ కావడం లేదని చివరగా బొల్టర్ మిషన్ ప్రవేశపెట్టారన్నారు. సింగరేణి అధికారుల పర్యవేక్షణ లోపంతో గతంలో ప్రాజెక్టు ఆఫీసర్లుగా ఈగనికి పనిచేసిన అధికారుల తప్పిదాల వల్ల లూజు కోల్ తీసుకున్నారని అన్నారు. సింగరేణి సంస్థ దీర్ఘకాలిక ప్రయోజనాలు కాపాడాలనే చిత్తశుద్ధి అధికారులకు లేకపోవడం ఏ మాత్రం భావ్యం కాదన్నారు. సంస్థ ప్రగతికి సింగరేణి అధికారులు సమన్వయంగా పనిచేయవలసిన అవసరాన్ని గుర్తించకపోవడంతో 28 రోజులుగా ఉత్పత్తి నిలిపి వేయబడిందని అన్నారు. బొగ్గు ఉత్పత్తి నిలిచి పోవడంతో కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు మానసిక క్షోభకు గురఅవుతున్నారన్నారు. కార్మిక వర్గానికి ఈగని విషయంలో భరోసా కల్పించడంలో సింగరేణి అధికారులు చొరవ తీసుకోకపోవడం శోచనీయం. శాంతిఖని గనిలో పనిచేస్తున్న మైనింగ్ అధికారులు, మెకానికల్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో నష్టం జరుగుతుందన్నారు. జేఎంఎస్ ప్రైవేట్ కంపెనీ అధికారులు సహకరిం చకపోవడం, సింగరేణి యాజమాన్యంతో ప్రైవేట్ కంపెనీకి టెండర్ షెడ్యూల్ లో ఉన్న టెర్మ్స్ అండ్ కండిషన్స్ ను ఇంప్లిమెంట్ చేయకపోవడం, అధికారులు వారిపై కర్రపెత్తనం చేయడం వల్ల ఈ ప్రైవేట్ కంపెనీకి సింగరేణి అధికారులకు మధ్య సమన్వయం లోపించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత సాధించలేక పోతున్నామన్నారు. సింగరేణి యాజమాన్యం ఈ ప్రాజెక్టు విషయంలో గతములో జరిగిన తప్పిదలను సరిచేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పిదాల వల్ల జరిగిన నష్టాన్ని విచారణ చేసి అట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గని మేనేజర్ ను ఫెయిల్ చేయాలని కొందరు అధికారులు ఆయన సూచనలు పాటించకపోవడం, ఏజెంటు సూచనలు బేఖాతరు చేయడం, జియం ఆదేశాలు అమలు చేయకపోవడం మిగితా 10లో

## మహాముత్తారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ పత్రం దాఖలు చేసిన లింగమల్ల రాజమణి



**మహాముత్తారం డిసెంబర్03 (జనం సాక్షి)** మహాముత్తారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా లింగమల్ల రాజమణి-సదవలి రావు మొదటి నామినేషన్ పత్రం దాఖలు చేశారు. బుధవారం నామినేషన్ వేసే ముందు భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము సర్పంచిగా పోటీ చేయడానికి దళితుల ఆశాజ్యోతి ఆరాధ్య దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కరే అని అందుకే ఆ మహా వ్యక్తిని స్మరించుకోవడం జరిగిందన్నారు. మహాముత్తారం గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పాటుపడతామని ఓటరు మహాశయులు తమను ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం



**హన్మకొండ, ప్రతినిధి డిసెంబర్ 3 (జనం సాక్షి) :** హనుమకొండ నగరంలోని పెగడపల్లి డబ్బాలు జంక్షన్ లో నిజాయితీకి ప్రతీకగా ఇద్దరు విద్యార్థులు నిలిచారు. ఏకశిల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పూజిత, లిథివిక్ అనే బాలబాలికలు తాము బడికి వెళ్లే ప్రాంతములోని రహదారిపై రూ. 400 నగదును గుర్తించారు. ఆ మొత్తాన్ని ఏమాత్రం ఆలోచించకుండా అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీస్‌కానిస్టేబుల్ రమేష్ గంగాధర్ కు అప్పగించారు. డబ్బు చిన్నదైనా, పెద్దదైనా నిజాయితీగా ఉండడమే ముఖ్యమని గుర్తించిన విద్యార్థుల ధర్మాన్ని కానిస్టేబుల్ అభినందించారు. విద్యార్థులు అప్పగించిన సొమ్మును పోలీసు స్టేషన్‌లో జమ చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులు పూజిత, లిథివిక్‌ల నిజాయితీని అందరూ ప్రశంసిస్తున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**చిట్యాల, డిసెంబర్ 03( జనం సాక్షి):** మండల కేంద్రంలోని భవిత సెంటర్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ పర్సన్ సంద మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి హాజరై వివిధ వైకల్యాలు గల దివ్యాంగుల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రేమ, అనురాగం, శ్రద్ధ ప్రోత్సాహం ఉండాలని అన్నారు .విద్యార్థులు అవయవలోపాన్ని మరచి స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బండారి సదయ్య, స్పెషల్ కేర్ టేకర్ కళావతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ సీఈఓకు ఘన సన్మానం



**నెరడిగొండ డిసెంబర్3( జనంసాక్షి):**జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ (డీసీసీబీ) నూతన సీఈఓ సూర్యప్రకాష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా బుధవారం రోజున బోథ్ మండల పీఏసీఎస్ కు సందర్శించగా స్థానిక సహకార సంఘాల నాయకులు చైర్మన్ సాబ్లే కిషోర్ పీఏసీఎస్ సెక్రెటరీ నాగభూషణం లు ఘన స్వాగతం పలికారు.పూల మాలలు వేసి,శాలువా కప్పి సన్మానించారు.వారు జిల్లా సహకార రంగాన్ని మరింత బలోపేతం చేస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.సీఈఓ మాట్లాడుతూ సహకార బ్యాంకుల సేవలను గ్రామీణ ప్రాంతాలకు చేరువ చేస్తామని,రైతులకు సకాలంలో రుణాల మంజూరు,సహకార సంఘాల అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తామని పేర్కొన్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్** హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 03 (జనం సాక్షి) :దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జిల్లా మహిళా, శిశు,దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దివ్యాంగుల నుండి నేర్చుకోవాల్సిన చాలా విషయాలు మనకెంతో ఉన్నాయని, ఇక్కడ మీరు చేసిన ప్రదర్శనలతో తెలుస్తుందని పేర్కొన్నారు. ఏదో కావాలి అనుకునే మిగతా వారి కంటే ఉన్నంతలోనే మీరంతా ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ కార్యక్రమం ద్వారా తెలుస్తుందన్నారు. మిగతా వారితో దయ, కరుణ, సహానుభూతి, ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసంతో ఉంటారని అన్నారు. ఇలాంటి లక్షణాలు అందరిలో ఉంటే ఇంకా ఎక్కువగా పరస్పర గౌరవం సమాజంలో ఉంటుందన్నారు. దివ్యాంగుల సౌకర్యార్థం కోసం అంబేద్కర్ భవన్, కలెక్టరేట్ లో ర్యాంపు సౌకర్యం ఏర్పాటు చేయుటకు తక్షణ చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో మేన శ్రీను, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఇనంపెల్లి జోనా, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ కె.అనితా రెడ్డి, విద్యా ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ల మహేందర్, దివ్యాంగ సంఘం ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, సిడిపివో విశ్వజ, ఎఫ్ఆర్వో రవి కృష్ణ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## అండాశయ గడ్డ శస్త్ర చికిత్స విజయవంతం



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 03 (జనం సాక్షి)**2025 డిసెంబర్ 3వ తేదీ బుధవారం, వరంగల్‌లోని సీకేఎం గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పిటల్‌లో వైద్య బృందం 75 ఏళ్ల వృద్ధ మహిళపై భారీ అండాశయ గడ్డ (ఓవరియన్ సిస్ట్) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ప్రసూతి , స్త్రీరోగ విభాగాధిపతి డా. స్వరూప మార్గదర్శకత్వంలో, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. లక్ష్మీదేవి పర్యవేక్షణలో, అసోసియేట్ ప్రొఫెసర్ డా. జ్యోతిర్మయి నాయకత్వంలో సీనియర్ రెసిడెంట్లు డా. జారా, డా. స్నేహ మరియు రెసిడెంట్లు డా. మౌనిక, డా. అఖిల, డా. నమ్రత, డా. సుప్మిత, డా. చిన్మయి, డా. షబీనా లతో పాటు స్క్రబ్ నర్సులు శ్రీమతి సౌజన్య, శ్రీమతి సుగుణలతో కూడిన సర్జికల్ బృందం శస్త్రచికిత్స నిర్వహించింది. దాదాపు రెండేళ్లుగా పొత్తికడుపు ఉబ్బడుతూ, నడవడం, రోజువారీ పనులు చేయడం కష్టంగా మారినా, వయసు అధికం కారణంగా చాలాసంఖ్యలో ఆసుపత్రులు శస్త్రచికిత్సకు ముందుకు రాకపోవడం తో, రోగిని చివరకు సీకేఎం హాస్పిటల్‌కి రిఫర్ చేశారు. అనస్థీషియా విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా. బేబీ రాణి నేతృత్వంలో డా. యాస్మిన్ అంజుమ్, డా. సైఫ్, డా. రమేష్‌లతో కూడిన అనస్థీషియా బృందం శస్త్రచికిత్స మొత్తం సమయంలో నిశితంగా పర్యవేక్షిస్తూ రోగిని సురక్షితంగా ఉంచింది. సుమారు 30 x 35 సెంటీమీటర్ల పరిమాణం, దాదాపు 5 కిలోల బరువు గల అండాశయ గడ్డను పూర్తిగా తొలగించగా, శస్త్రచికిత్స తరువాత రోగి పరిస్థితి స్థిరంగా ఉండి, ఐసియులో వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్యం మెరుగు పడుతోంది.

## మామునూరు పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం




**రాయపర్తి,డిసెంబర్ 03(జనంసాక్షి):**పశువుల ఆరోగ్యం పట్ల రైతులు శ్రద్ధ వహించాలని మండల పశు వైద్య అధికారి శృతి అన్నారు.మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో మామునూరు పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) భాగస్వామ్యంతో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత పశువైద్య చికిత్స శిబిరం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ శిబిరంలో మొత్తం 240 పశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించమని తెలిపారు.శిబిరంలో చికిత్స,నట్టల నివారణ మందులు,గర్భ నిర్ధారణ పరీక్షలు,అవసరమైన మందుల పంపిణీ పూర్తిగా ఉచితంగా అందించామని తెలిపారు.శస్త్రచికిత్సల ద్వారా గేదెల ఆరోగ్య సమస్యలకు తక్షణ సమర్థవంతమైన పరిష్కారం అందించాం.శిబిరంలో మామునూరు పశువైద్య కళాశాల నుండి మొత్తం 31 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డా.ఎం.శ్రీనివాస రెడ్డి,డా.సాగి రాజు,డా.జ్యోతి,డా.అనిల్ కుమార్ రెడ్డి,ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.ఎస్.వంశీ కృష్ణ,డా.రాజశ్రీ తో పాటు కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు,పశు వైద్య సిబ్బంది,తిర్మలాయపల్లి గోపాలమిత్రులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో అయ్యప్ప స్వామి పడిపూజ

**చెన్నారావుపేట, డిసెంబర్ 3 (జనం సాక్షి):** మండల కేంద్రంలో వడ్లకొండ రాజ్ కుమార్ -సరిత దంపతుల స్వగృహ లో అయ్యప్ప స్వామి పడిపూజను భక్తి సద్దలతో ఘనంగా నిర్వహించారు. బుధవారం గురుస్వామి భద్రు నేతృత్వంలో సంప్రదాయ బద్దంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి నలుమూలల నుంచి అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. మకర జ్యోతి దర్శన ప్రయాణానికి సిద్ధమవుతున్న అయ్యప్ప స్వాములంతా ప్రార్ధనలు చేసి భజన%-%పూజా కార్యక్ర మాలలో పాల్గొంటూ చెన్నారావుపేట మండలాన్ని ఆధ్యాత్మిక వాతావరణంగా మార్చుతు న్నారు.ఈ కార్యక్రమంలో గురు స్వామి గొడిశాల సురేందర్, ఆకుల మనోహర్, లక్కకుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# తడి పొడి చెత్తను వేరు చేద్దాం స్వచ్ఛ వరంగల్ నిర్మిద్దాం



వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 03 (జనం సాక్షి)"చేయి చేయి కలుపుదాం - తడి పొడి చెత్త ను వేరు చేద్దాం స్వచ్ఛ వరంగల్ ను నిర్మిద్దాం" లక్ష్యం తో బుధవారం వరంగల్ పరిధి 42 వ డివిజన్ రంగశాయి పేట ,38 వ డివిజన్ ఖిలా వరంగల్ ప్రాంతాల్లో స్థానికులకు అవగాహన కోసం ఏర్పాటు చేసిన ర్యాలీ లో పాల్గొని తడి పొడి చెత్తను వేరు చేసి అందించాలని స్థానికులకు సూచించిన నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్, చాహత్ బాజ్ పాయ్. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి టి ఎం సి రమేష్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను ఆస్కి ప్రతినిధులు డా.రాజ్ మోహన్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎండి షబానా



డిసెంబర్ 03 (జనం సాక్షి)'ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎండి షబానా నుపరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఎండి షబానా ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ గా నామినేషన్ వేయడం అయినది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుడు లాగా పనిచేసి షబానా గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు సూచిస్తూ వారి గెలుపుకై కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, జిల్లా నాయకులు మార్కా రజనీకర్ గౌడ్, రవీందర్, పరికరాల వాసు తదితరులు ఉన్నారు.

# నృసింహుడి హుండీ లెక్కింపు

## హుండీల ద్వారా 7,39,429 రూపాయల ఆదాయం



మంగపేట డిసెంబర్ 03 (జనంసాక్షి)తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాదగి రిగుట్టగా సుప్రసిద్ధి చెందిన స్వయంభు క్షేత్రం మల్లూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం. బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన మొక్కుబడి హుండీలలో 127 రోజులలో భక్తుల కానుకల ద్వారా 7,39,429 రూపాయల ఆదాయం సమకూ రినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రేవెల్లి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ ధర్మదాయ శాఖ పరకాల డివిజన్ పరిశీలకులు అనిల్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ అర్చకులు కారంపూడి పవనా కుమారాచార్యులు ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ ముక్కామల వెంకటనారాయణ శర్మ అనిపెద్ది రాజీవ్ నాగశర్మ ఆలయ సిబ్బంది సీతారాములు, శేషు, అజయ్, గణేష్, నవీన్, నాగార్జున్, మహేష్, పుల్లయ్య, మణుగూరు శ్రీవారి సేవా సమితి బృందం పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిక

కండువాలు కప్పి ఆహ్వానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల

చెన్నారావుపేట, డిసెంబర్ 3 (జనం సాక్షి): మండలం లోని కోనాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయ కులు పసునూటి నవీన్, దౌతపురవు ప్రశాంత్, పసునూటి మాణిక్యం, పసునూటి రజనీకర్ లు బిజెపి పార్టీలో చేరారు. జిల్లా యువ మోర్చా కార్యదర్శి ఎర్ర రాజు ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బుధవారం బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జ్ పునః ప్రారంభించాలి



బెల్లంపల్లి, డిసెంబర్ 3, (జనంసాక్షి) బెల్లంపల్లి పట్టణం లోని రైల్వే అండర్ బ్రిడ్జిని పునః ప్రారంభించాలని ఆటో యూనియన్ నాయకులు బుధవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కిందట కాల్ టెక్స్ అండర్ బ్రిడ్జి మూసి వేయడం వల్ల రాంనగర్, హనుమాన్ బస్తి, అశోక్ నగర్, బూడిది గడ్డ బస్తి వాసులకు ప్రయాణికులకు సమయానికి స్కూల్ పిల్లలు వారి స్కూళ్లలో చేర్పుటకు ఆలస్యం అవుతున్న దని, పేరెంట్స్ సరైన సమయానికి స్కూల్లకు చేరవేర్చాలన్న క్రమంలో ఉదయాన్నే లేచి వారు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమయానికి వారి స్కూళ్లలో దింపుటకు ఆటో డ్రైవర్లు కూడా ఇబ్బందులు పడుతున్నారని. ఉదయాన్నే రైల్వే స్టేషన్ వెళ్లడానికి గాని, ఎమర్జెన్సీ హాస్పిటల్ వెళ్లే సమయానికి అండర్ బ్రిడ్జి నుండి ఆటోలు గాని, బైకులు గాని, అంబులెన్స్ గాని ఆ దారిన వెళ్లలేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. సమస్యను ఇప్పటికైనా గుర్తించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవతో 10 సంవత్సరాల తర్వాత కాల్ టెక్స్ అండర్ బ్రిడ్జ్ ప్రారంభం అయిన ప్పటికీ రైల్వే అధికారులు మళ్లీ రైల్వే బ్రిడ్జి మళ్లీ మూసివేస్తారన్న సమాచారం మాకు తెలిసిందని, భారీ వాహనాలను రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి వెళ్లకుండా బైకులు ఆటోలు రైల్వే అండర్ బ్రిడ్జి నుండి వెళ్లే మార్గం ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు తెలిపాలని అన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జ్ మూసి వేస్తే పెద్ద ఎత్తున ఆటోలు కార్మికులతో రాస్తారోకోలు చేసి ఆటోలు నిలిపివేసి ప్రజల సహకారం తో తీసుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆటో యూని యన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ హెచ్చరించా రు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తాజామాజీ ప్రజా ప్రతిని ధులు నెల్లి రమేష్, బండి ప్రభాకర్, ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్, యూనియన్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

చెన్నారావుపేట, డిసెంబర్ 3 (జనం సాక్షి): చెన్నారా వ పేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని మండల ఎన్నికల అధికారి, ఎంపి డీఓ వెంకట శివానంద్, మండల ఎన్నికల కోడ్ ఆఫ్ కం డక్ట్ అధికారి, తహసిల్దార్ మహమ్మద్ అబిద్ అలీ లు సం దర్శించారు. బుధవారం చెన్నారావుపేట గ్రామ పంచా యతీ వద్ద ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికా రులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, జీపీఓ లు,పం చాయతీకార్యదర్శులకుపలుసూచనలు,సలహాలు ఇచ్చారు.



## హిందూ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

### నిర్మల్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు



నిర్మల్ బ్యూరో, డిసెంబర్03,(జనంసాక్షి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళను అవమాన పరుస్తూ, హిందూ సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ముస్లిం అంటే కాంగ్రెస్%% కాంగ్రెస్ అంటే ముస్లిం" అని మాట్లాడిన రేవంత్ రెడ్డి హిందువులను, హిందూ దేవీదేవతలను ఇలా అవమానపరచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర మతస్తుల దేవుళ్లపై వ్యాఖ్యలు చేసే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. హిందూ దేవుళ్ళను తూలనాడిన సిఎం ముక్కు నేలకురాకి హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, జిల్లా బీజెవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్,అల్లం భాస్కర్, శ్రీ రామోజీ నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఒడ్నాల రాజు, నాయకులు పొన్నం నారాయణ గౌడ్, ఆడెపు సుధాకర్, తోట సత్యనారాయణ, అయ్యన్న గారి రాజేందర్, కొండాజి శ్రావణ్, విజయ్, జప ప్రసాద్, గంజి రాజు, రంజిత్, దిలీప్, సాత్విక్, రాము, మహేష్, రవి,లింగం, బంటి, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



పరకాల, డిసెంబర్ 3 (జనం సాక్షి):హిందూ దేవతలను అవమానించే రీతిలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పరకాల పట్టణంలో బీజేపీ నిరసన చేపట్టింది. పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీగా గుమికూడి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు.నిరసనలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ సిఎం పదవిలో ఉన్న వ్యక్తి ప్రజల భక్తి భావాలను, హిందూ దేవతల గౌరవాన్ని దెబ్బతీయడం అత్యంత దురదృష్టకరమని, ఇది సీఎం బాధ్యతారాహిత్యమైన ప్రవర్తన అని తీవ్రంగా మండిపడ్డారు. హిందూ మతాన్ని అవమానించే వ్యాఖ్యలు చేయడం ఒకవైపు ప్రభుత్వ విధానాలకు, మరోవైపు ప్రజలకు ఇచ్చిన హామీలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. "హిందువుల సెంటిమెంట్‌ను కించపరిచే ఏ ప్రయత్నాన్నైనా బీజేపీ అసలు సహించదనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ భావాలను కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం తాకట్టు పెట్టుబోతుందా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి నాయకత్వం వహించే వ్యక్తి ఇలాంటి వ్యవహారం చేస్తే రాష్ట్రంలో మతసహనం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.సీఎం వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే బీజేపీ మరింత ఉగ్రరూపంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరిం చారు. ఈ నిరసనలో బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి జిల్లా నాయకులు బెజ్జంకి పూర్ణ చారి, మారేడుగొండ భాస్కరాచారి, కుక్కల విజయ కుమార్, అధ్యక్షులు సారంగ నరేష్, రామకృష్ణ, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడతనామినేషన్ కు ఆరు కేంద్రాలు ఏర్పాటు

మహాముత్తారం, డిశంబర్ 03 (జనం సాక్షి)మహా ముత్తారం మండలం లోని 24 సర్పంచ్, 196 వార్డు స్థానాలకు పేజ్ 3 జరుగుతున్నందున అధికారులు ఆరు నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.కొర్ల కుంట ఎంపీ యుపిఎస్ పాఠశాల లో నామినేషన్ కేంద్రంలో కొర్లకుంట, జిలపల్లి, మాదారం, వజినేపల్లి, ములుగుపల్లి నామినేషన్ కేంద్రంలో ములుగు పల్లి, స్తంభంపల్లి (పి పి) పోలారం, మహా ముత్తారం నామినేషన్ కేంద్రంలో యామన్ పల్లి, నిమ్మగూడెం,యత్నారం, ముత్తారం, మహబూబ్ పల్లి, పెగడపల్లి ఆశ్రమ పాఠశాల నామినేషన్ కేంద్రంలో పెగడపల్లి, సింగంపల్లి, ప్రేమ్ నగర్, రెడ్డిపల్లి, కనుకునూర్, రేగుల గూడెం, సింగారం, స్తంభంపల్లి (పీ కే), బోర్ల గూడెం, నల్ల గుంట మీనాజీపేట నామినేషన్ కేంద్రంలో నర్సింగాపురం, నల్లకుంట మీనాజీపేట, గండి కామారం గ్రామాల వారు తమ తమ నామినేషన్ కేంద్రంలో సమయం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 :గంటల వరకు నామినేషన్ స్వీకరించబడునని మండల అభివృద్ధి అధికారి నిశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇది మన జాతర - ఒకే జట్టులా కలిసి పని చేద్దాం

### మేడారం మహా జాతరను విజయవంతం చేద్దాం



**ములుగు బ్యూరో,డిసెంబర్03(జనం సాక్షి):**జనవరి నెలలో నిర్వహించనున్న మేడారం మహా జాతర విజయవంతం కోసం అవసరమైన సమన్వయ చర్యలపై జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ బుధవారం రోజున పూజార్లతో మరియు అభ్యుదయ సంఘం యువతతో సమావేశం నిర్వహించారు.ఎస్పీ మాట్లాడుతూ ఇది మన జాతర అందరం ఒక జట్టు లా కలిసి పనిచేస్తేనే జాతర విజయవంతమవుతుంది.గత పుణ్యం వల్లే ఈ జాతర లో తల్లులకు సేవ చేసే అదృష్టం మనందరికీ లభించింది అని అన్నారు.సమన్వయం-భద్రతపై కీలక సూచనలుపూజారులు,యువత కోసం ప్రత్యేక పాసులు జారీ చేసి పూజారులు,యువత, పోలీస్ శాఖ మధ్య సమన్వయ లోపం లేకుండా కృషి చేస్తానని సూచించారు.ఈ సంవత్సరం మేడారం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు విస్తృతంగాజరుగుతుండటంతో భక్తుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు ఇందుకోసం 10,000 మందికి పైగా పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌తో సమీక్షించి, పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తయ్యేలా విజ్ఞప్తి చేస్తానని ఎస్పీ గారు అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ -పార్కింగ్ ఏర్పాట్లు... గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మరియు పార్కింగ్ సమస్యలు లేకుండా మెరుగైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

జాతరకు వచ్చే ప్రతి భక్తుడు సులభంగా దర్శనం చేసుకుని సురక్షితంగా తిరిగి ఇంటికి చేరేలా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు పూజారులు,యువత,మేడారం ప్రజలు, పోలీసులు అందరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేసి, ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ ఒక కుటుంబం లా పని చేసి మహా జాతరను విజయవంతం చేయాలనీ ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ పూజారులు, గోవిందరాజు, పగిడిద్ద రాజు పూజారులు ములుగు డీఎస్పీ రవీందర్,పస్రా సీఐ దయాకర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,అభ్యుదయ యూత్ యువత కన్నెపల్లి యువత తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 3 (జనం సాక్షి) :నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినే షన్ల ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం పరిశీలిం చారు.హనుమకొండ జిల్లాలో మూడో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన దామెర క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో దామెర, ల్యాదెళ్ళ గ్రామ పంచాయతీలకు, ఒగ్లాపూర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఒగ్లాపూర్, దమ్మన్నపేట గ్రామపం చాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఉన్న ఎలక్షన్ నోటీస్, రిజర్వేషన్ల జాబితా లను పరిశీలించారు. ఆర్వోలు, ఏఆర్వోలతో నామినేషన్ల ప్రక్రియ గురించి కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, నామినేషన్ల ప్రక్రియను ఎంపీడీవో కల్పన జిల్లా కలెక్టర్ కు వివరించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది, పోలీస్ భద్రత గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణం గానిర్వహి ంచాలని కలెక్టర్ సూచించారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిక

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

చెన్నారావుపేట, డిసెంబర్ 3(జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అక్కల్ చెడ గ్రామ మాజీ వార్డు సభ్యులు భూక్య రవి బిఆర్ఎస్ పార్టీలో చేరాడు. బుధవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, ములుక సాంబయ్య కవి, భూక్య కిషన్ నాయక్, ఒంటరి రాములు, బాదావత్ వీరు, గ్రామ అధ్యక్షులు ధోని రామచంద్రు, ముత్యం వీరస్వామి, కేశబోయిన సారయ్య, లావుడియా దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎన్నికైన ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ విద్యార్థులు



**పర్వతగిరి డిసెంబరు 3 (జనం సాక్షి)** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో : జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలు ఈరోజు ఆర్ డి ఎఫ్ ఆర్చరీ అకాడమీ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ అకాడమీలకు చెందిన సుమారు 38 ఆర్చరీ క్రీడాకారులు పాల్గొని తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలో %=ఐఖీ% ఆర్చరీ అకాడమీ కి చెందిన సీనియర్ విద్యార్థులు ఆర్చరీ క్రీడలో తమ అద్భుత ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో ఎస్టీలు (%ూ×%) మరియు కానిస్టేబుళ్లు కూడా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం విశేషం సీనియర్ ఇండియన్ రౌండ్ బాలుర విభాగం: బి.శర్వన్ కుమార్, ఎండి.బాబా షర్ఫుద్దీన్ అలీ, బి.ఆదర్శ్, బి.అశ్వంత్, జి.అనిల్ కుమార్, పి.చలపతిరాష్ట్ర జట్టుకు ఎంపికైనట్టు ప్రిన్సిపల్ తెలిపారు. బాలికల విభాగంలో: రఫీకా, సిహెచ్.స్వరూప, పి.బృందా, జె.మౌనిక, జి.పైనీ, ఎల్.అశ్విని కూడా ప్రతిభ ఆధారంగా రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు అని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల ఏడవ తారీఖు నుండి 9వ తారీకు వరకు కొల్లూరు, హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది.రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలను ప్రారంభించి, ఎంపికైన క్రీడాకారులను పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలిపారువిద్యార్థుల విజయాలపై కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్, ఆర్చరీ కోచ్ బండారి భరత్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఎకడమికేడ్ ప్రవీణ్ ఏవో సతీష్ మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# దివ్యాంగులు సంఘాలుగా ఏర్పడాలి

**సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలి**

**వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**

**కేఎంసీలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం**



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 03 (జనం సాక్షి)** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ లోని ఎన్నారై ఆడిటోరియం హాల్ నందు జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, ముందుగా అందరికీ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగులు అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, చాలా ప్రతిభావంతులని తెలిపారు. వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులు అందరూ సంఘాలుగా ఏర్పాటు అవ్వాలని కోరడం జరిగింది. ప్రతి సంఘంలో ఐదుగురు నుండి 15 మంది వరకు ఆ సంఘంలో సభ్యులుగా ఉంటారు. సంఘంలో చేరిన దివ్యాంగ సభ్యులకు మాత్రమే డిఆర్డిఏ తరఫున ఒక్కొక్క సంఘానికి 20 లక్షల దాకా బ్యాంకు నుండి లోన్లు ఇప్పటించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా సంక్షేమ శాఖ ద్వారా జరిగే ప్రతి సంక్షేమ పథకాలను దివ్యాంగులు అందరూ కూడా ఉపయోగించు కోవాలని కోరడం జరిగింది. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవించుకోవడం మనందరి బాధ్యతగా చెప్పారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులకు అందే ప్రయోజనాలని పలు సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఇటీవలే దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం వచ్చిన నోటిఫికేషన్ లో భాగంగా అర్హత కలిగిన దివ్యాంగులను జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలోఎంపిక చేయడం జరిగిందని, త్వరలో ఎంపిక చేసిన దాని ఆధారంగా వారికి పరికరాలు అందిస్తామని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ, ఫిబ్రవరి 2025 వరకు దివ్యాంగుల కొరకు సదరం సర్టిఫికెట్ ఇచ్చారని ఆ తదుపరి అనగా మార్చ్ 2025 నుండి సదరం బదులు యూ డి ఐ డి ( యూనిక్ డిజబులిటీ ఐడెంటిటీ కార్డు) జారీ చేస్తున్నామని తెలిపారు. ఇందులో ఇంతకుముందు ఏడు రకాల వైకల్యాలు ఉండేవి ఇప్పుడు అవి 21 రకాలుగా మార్పు చేసి యు డి ఐ డి ఇస్తున్నామని తెలిపారు. వైకల్యం కలిగిన దివ్యాంగులు మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని ఎంజీఎం హాస్పిటల్ మరియు రీజనల్ కంటి హాస్పిటల్ నందు డాక్టర్ల ద్వారా అర్హత కలిగిన వారికి ప్రాసెస్ చేయడం జరుగుతుంది. వారికి పోస్టు ద్వారా యూ డి ఐ డి కార్డు రావడం జరుగుతున్నది. దీనిని వైకల్యం కలిగిన దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని యు డి ఐ డి కార్డు పొందాలని తెలిపారు. సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గౌరవ శ్రీమతి దివ్య దేవరాజన్ ఐఏఎస్ గారు ప్రతి జిల్లా లోని ఒక హాస్పటల్ కి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని, అందులో భాగంగా వరంగల్ జిల్లాలోని దివ్యాంగుల కొరకు ఎంజీఎం హాస్పిటల్ లోని ఒక భవనంలో ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి వీటిని ఉపయోగిస్తామని తెలిపారు. దీనికోసం గౌరవ కలెక్టర్ గారితో మరియు ఎంజీఎం సూపరిండెంట్ గారితో మాట్లాడి ఉపయోగిస్తామని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలోని దివ్యాంగులు దివ్యాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసే దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలలో చేరాలని, అందులో ఉన్నవారికి మాత్రమే బ్యాంకు ద్వారా లోన్లు మంజూరు చేపించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గత నెల29 న నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి మరియు రెండవ బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. పాల్గొన్న దివ్యాంగుల అందరికీ భోజన సదుపాయం కూడా కల్పించడం జరిగింది.కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు , డీఈవో రంగయ్య నాయుడు , డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సాత్విక , లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలీ రాజుగారు, డి వై ఎస్ ఓ అనిల్ కుమార్ , పిడి మెప్మా రేణుక మరియు ఇతర జిల్లా అధికారులు మరియు సిబ్బంది, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, డి ఆర్ డి ఏ సిబ్బంది, జిల్లా దివ్యాంగుల కమిటీ మెంబర్లు, పలు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, దివ్యాంగ విద్యార్థులు, జిల్లా నలుమూలల నుండి దాదాపు 500 మంది దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వికలాంగులకు సమాజంలో సముచిత స్థానాన్ని కల్పించాలి

నల్లబెల్లి, డిసెంబర్ 0 3 (జనంసాక్షి) వికలాంగులకు సమాజంలో సమచిత స్థానాన్ని కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్ అధ్యక్షతన ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞానం ఎవరి సొత్తు కాదని, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వికలాంగులకు కేటాయించిన ఐదు శాతం రిజర్వేషన్లు అందేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. వికలాంగులు మనోధైర్యాన్ని పెంపొందించుకోనీ అన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా బలపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి విజయ్, అనుముల మల్లారెడ్డి, గుండారపు రమేష్, పరికి సూర్య, భూక్య సోములు, మామిళ్ళ రాజు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ధర్నాకు తరలిన జర్నలిస్టు నాయకులు



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 3 (జనం సాక్షి) :జర్నలిస్టుల సమస్యల సాధనకు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) ఆద్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన మహా ధర్నాకు బుధవారం హనుమకొండ జిల్లా నుండి భారీగా జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఉదయం 7 గంటలకు హనుమకొండ హరిత కాకతీయ హెూటల్ నుండి బయలుదేరి హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కార్యాలయంకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. హనుమకొండ జిల్లా నుండి తరలి వెళ్లిన వారిలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్,కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య,కోశాధికారి బోళ్ల అమర్, యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి,నార్లగిరి యాదగిరి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్,సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్ర ప్రసాద్, సాయిరాం,వలిశెట్టి సుధాకర్,కె.దుర్గా ప్రసాద్, ఎండి నయీం పాషా,శ్రీహరి రాజు, బి. విజయ్ రాజ్,యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జిల్లాలో జయశంకర్ ఫౌండేషన్ సేవలు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. వికలాంగుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి కలెక్టర్ ఆఫీస్ లో బుధవారం జరిగిన కార్యక్రమంలో జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పాల్గొని మానసిక వికలాంగుల స్కూల్ పిల్లలకు అందించేందుకు స్కూల్ బ్యాగ్స్ ఏర్పాటు చేయగా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ఆ పిల్లలకు పంపిణీ చేశారు. జిల్లాలో అయిలి మారుతీ చేస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గుర్తించి అయిలి మారుతిని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంకీర్త్, జడ్జి అఖిల, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డిఎం అండ్ హెచ్ఓ మధుసూదన్, సభ్యులు పాల్గొని మారుతిని అభినందించారు.

## 3వ ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయండి: పద్యకవి వెంకట్



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్03, (జనంసాక్షి)** జనవరి 3-5 తేదీలలో అమరావతిలో జరగనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల ఆహ్వాన పత్రాలను బుధవారం ముధోల్ లోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో పద్యకవి. బి. వెంకట్, ప్రిన్సిపాల్ సాయినాథ్, కవి శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం, డా. గజల్ శ్రీనివాస్ నిర్వహణలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవనున్నారని తెలిపారు.తెలుగు సాహిత్యం-సంస్కృతిని ప్రతిబింబించే ఎన్నో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ తరపున దివ్యాంగుడు వార్డ్ మెంబర్ బరిలో



**సారంగాపూర్, డిసెంబర్ 3 (జనం సాక్షి)**సారంగాపూర్ మండలం కౌట్ల బి గ్రామంలో 2 వ వార్డు కి కాంగ్రెస్ పార్టీ తరపున బేడద శంకర్ దివ్యంగుడు బరిలో దిగారు. రెండు చేతులు లేకున్నా ఆత్మస్థైర్యంతో రాజకీయంలో దివ్యాంగులకు కూడా అవకాశం ఆసక్తి ఉండడం పోటీ చేయడం పలువురిని ఆకట్టుకుంది. నామినేషన్ వేయడంతో గ్రామ ప్రజలు అభినందించారు.



## సీఎం దిష్టిబొమ్మ దహనం

**బెల్లంపల్లి, డిసెంబర్ 3, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో బుధవారం బీజేపీ పట్టణధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్, పట్టణ్యక్షురాలు దార కళ్యాణి మాట్లాడుతూ హిందువుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి బ్రహ్మచారులకి ఒక దేవుడు, ఇద్దరూ భార్యలు ఉన్నవారికి ఒక దేవుడు, హిందువులకు మాత్రమే ముక్కోటి దేవుళ్ళు అని అనుచిత వ్యాఖ్యలు చేయడానికి బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. హిందువులు ఓట్లు వేసి గెలిపించినందుకే హిందూ దేవతలను అవమానిస్తూ మాట్లాడుతున్నావా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. హిందూ దేవి దేవతలను అవమానిస్తే ఊరుకునేది లేదని, హిందువులకు చిత్తశుద్ధి ఉంటే రాబోయే సర్పంచ్ ఎన్నికలలో ఈ హిందూ ద్రోహికి తగిన గుణ పాఠం చెబుతూ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి మరీ బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రావణ్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, కళ్ళేపల్లి నవీన్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎరుకల నర్సింగ్, మహిళా మోర్చా జిల్లా నాయకులు నల్లుల సంగీత, పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత, ఎర్రోజు శ్రీనివాస్, చింతకింది లావణ్య, రాజేశ్వరి, కోదాటి కళావతి, సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి, హరీష్, అల్లకాటి మహేష్, షేక్ గౌస్ బాబా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రైతు రత్నా అవార్డు అందుకున్న ఆదర్శ రైతు

**నిర్మల్ రూరల్, డిసెంబర్03(,జనంసాక్షి)** కన్హా శాంతి వనం నందిగామ రంగారెడ్డి జిల్లా లో మహా కిసాన్ మేళా - సందర్భంగా తెలంగాణ రాష్ట్రం లోని పలు జిల్లా లలో వివిధ పద్ధతులలో ఆదర్శంగా సాగు చేస్తున్న రైతులకు రైతు రత్న అవార్డు తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ద్వారా ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా తల్వేద గ్రామానికి చెందిన కోమటి భు చ్చన్న కు ప్రకృతి వ్యవసాయం, దేశీయ వరి వంగడాలను భద్ర పరచడం ,విస్తరించడము వలన వారికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రైతు రత్న అవార్డు అందజేశారు.



## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

### గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం



**మంగపేట డిసెంబర్ 03 (జనంసాక్షి)**ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక మాట్లాడుతూ వంగవైకల్యం శరీరానికి తప్ప మనసుకు కాదని విద్యార్థులంతా విద్యలో ప్రావీణ్యం పొందాలని అలాగే విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకొని కన్న తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి గురువుల పేరులను నిలబెట్టే విధంగా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. అనంతరం జడ్పీ పాఠశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఈఆర్పి బానోతు కళ్యాణి, ఎమ్మార్సీ సిబ్బంది శ్రీధర్, బాలకృష్ణ, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు మత్స్య సంపదపై దృష్టి సాధించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్03,(జనంసాక్షి)** మత్స్యకారులు మత్స్య సంపద పెంపు పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్ గ్రామంలోని చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్స్యకారులు మత్స్య సంపద వల్ల ఆర్థికంగా బలపడవచ్చు అని అన్నారు. విడుదల చేసిన చేప పిల్లలు, సరైన సైజుకు రాగానే, చేపలను పట్టి విక్రయించి లాభాలు పొందాలని ఆశించారు. ఈ చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఏడి ఫిషరీస్ రాజనర్సయ్య, తాసిల్దార్ ప్రభాకర్, మత్స్యకారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం 13 వవార్డ్ బీఆర్ఎస్ పార్టీ కైవసం



**ఏటూరునాగారం,డిసెంబర్ 03(జనంసాక్షి).**బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యం లో ఏటూరునాగారం 13వార్డ్ ఆవుల అక్షయ లక్ష్మి నారాయణ కాంగ్రెస్ పార్టీనీ వీడి బీఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఈ సందర్భంగా ఆవుల అక్షయ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లక్ష్మణ్ బాబు పేద ప్రజలకు సేవలు అందిస్తు ప్రజలకు ఏ కష్టం వచ్చిన సకాలంలో సహాయ సహకారం అందిస్తున్నారని, వారు చేసే సేవలకు గాను పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ప్రజల తరపున పోరాడుతున్న నాయకుడిగా గుర్తించి ఏటురునాగారం గ్రామ పంచాయతీ అభివృద్ధి కాకులమర్రి శ్రీలత వల్ల సాధ్యమైతదని మా సంపూర్ణ మద్దతు నేటి నుండి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు కి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీలో చేరానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏటూరునాగారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్, కోనేరు నగేష్, జాడి భోజరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించండి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, డిసెంబర్ 3 (జనం సాక్షి):**పరకాల నియోజకవర్గం లోని 109 గ్రామాల్లో కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపించాలని పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి పిలుపుని చ్చారు.బుధవారం గీసుగొండ మండలంలోని ఊకల్ క్రాస్ వద్ద గల ఎస్ఎస్ గార్డెన్ లో గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను గెలిపించాలని అన్నారు.ఆయా గ్రామాల్లోని ముఖ్యమైన నాయకులు చాలెంజ్ గా తీసుకుని 109 మంది సర్పంచులు కాంగ్రెస్ కండువాలతో తన వద్దకు తీసుకు రావాలి అన్నారు.గెలిచి వచ్చిన వారి గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చే బాధ్యత తనదని అన్నారు.సర్పంచ్ ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు.మన పార్టీ వారే ఓటమికి ప్రయత్నిస్తే సహించం అని హెచ్చరించారు.మన కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి ప్రయత్నం చేసే వారిని సహించబోమని పార్టీలో వారు ఎంతటి వారైనా క్షమించనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ సీట్లు గెలుచుకుంటుంది,ప్రజలు కాంగ్రెస్ తోనే ఉన్నారు అని తెలిపారు.

# మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారికి ఘనంగా నివాళి

## మండలశాఖ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో



**మంగపేట డిసెంబర్ 03 (జనంసాక్షి)**తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం అమరుడైన మలిదశ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతా చారి 16 వ వర్ధంతి వేడుకను మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండలశాఖ అధ్యక్షుడు గాదె శ్రీనివాస చారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కమలాపురం అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకాంతాచారి చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులఫోరం మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాసచారి మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం శ్రీకాంతాచారి ఆత్మ బలిదానానికి సిద్దమై 2009 డిసెంబర్ 03 న తన ప్రాణాలను అర్పించిన మలిదశ తొలి అమరుడు అని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమ సమయంలో పునాదిరాళ్లుగా ఉన్న ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి గతంలో తెలంగాణ ఉద్యమకారులకు అలాగే ఉద్యమంలో పాల్గొని తెలంగాణ స్వరాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడిన కళాకారులకు ప్రతి ఒక్కరికి 10 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమకారులకు పెన్షన్, ఇంటి స్థలం, ఉచిత వైద్యం, అందించాలని వారు కోరారు. అలాగే మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి గుర్తుగా ప్రతి ఏటా డిసెంబర్ 3 వ తేదీని ఉద్యమకారుల దినోత్సవం గా ప్రకటించి ఆరోజు సెలవుదినంగా ప్రకటించాలని వారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘంమండల శాఖ అధ్యక్షుడు గాదె శ్రీనివాసచారి, జిల్లా ఉపాధ్యక్షుడు కుంట ఏడుకొండలు, గౌరవ అధ్యక్షులు పప్పు వెంకటరెడ్డి, చిలకమర్రి రాజేందర్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఎస్కె కుర్బాన్ అలీ, దంతనపల్లి నరేందర్, తుక్కాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 3(జనం సాక్షి):**విద్యార్థుల సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, హాస్టల్ నిర్వహణలో లోపాలుంటే తక్షణమే సరిదిద్దాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లో వరంగల్ జిల్లాలోని వెల్ఫేర్ హాస్టల్స్, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీల్లో) ఏర్పాటు చేసిన ప్రత్యేక కంప్లైంట్ బాక్స్లకు అందిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల నుండి పలు సమస్యలపై ఫిర్యాదుల పెట్టె ద్వారా అందిన ఫిర్యాదులను కలెక్టర్ పరిశీలించారు .విద్యార్థులు అందించిన పిర్యాదులను పరిగణలోకి తీసుకుని వాలీబాల్ కోర్టులు, మెడికల్ చెక్ అప్ కోసం మెడికల్ సూపర్వైజర్ ఏర్పాటు చేయాలని,నాణ్యత లోపం గల ఆహారం అందిస్తున్నా రని,పేరెంట్స్ తో మాట్లాడడానికి టెలిఫోన్ సౌకర్యం కల్పన,భోజనం నాణ్యత, రోజువారీ సరఫరాపై అందిన ఫిర్యాదులు.ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత విభాగాల అధికారులకు కలెక్టర్ కఠిన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలన్నారు. గీజర్స్, బ్లాంకెట్స్ లభ్యతపై ప్రత్యేక సమీక్ష చేసి హాస్టల్స్లో చలికాలం వేడి నీటి సౌకర్యం (గీజర్స్) లభ్యతపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. అవసరమున్న హాస్టల్స్ వివరాలతో కూడిన నివేదికలను తక్షణమే సమర్పించాలని సంక్షేమ విభాగ అధికారులను ఆదేశించారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ వారీగా హాట్ వాటర్ గీజర్స్, ఉలెన్ బ్లాంకెట్స్ వంటి తగిన వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థుల వసతి, భోజనం, శుభ్రత, భద్రత, రోజువారీ ఆహార సరఫరా, డీలర్ల ద్వారా బియ్యం%-%పప్పులు వచ్చే విధానం, ఆహార నాణ్యతపై కలెక్టర్ సమగ్రంగా ఆదేశాలు జారీ చేశారు. సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, తెలంగాణ మోడల్ స్కూల్స్, కేజీబీవీ హాస్టల్స్ సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. హాస్టల్స్లో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకు అధికారులు, వార్డెన్లు, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు భాగ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, , జి సి డి ఓ ఫ్లోరెన్స్, ఆర్ సి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి




**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 3( జనంసాక్షి):**దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూసమాజంలో గౌరవాన్ని పెంపొందించుకోవాలని వరంగల్ అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి అన్నారు.బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా బుధవారం కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ లోని ఎన్నారై ఆడిటోరియం హాల్ నందు జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, చాలా ప్రతిభావంతులని తెలిపారు. వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులు అందరూ సంఘాలుగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ప్రతి సంఘంలో ఐదుగురు నుండి 15 మంది వరకు ఆ సంఘంలో సభ్యులుగా ఉంటారు. సంఘంలో చేరిన దివ్యాంగ సభ్యులకు మాత్రమే జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ తరపున ఒక్కొక్క సంఘానికి 20 లక్షల దాకా బ్యాంకు నుండి లోన్లు ఇప్పటించడం జరుగుతుందని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా జరిగే ప్రతి సంక్షేమ పథకాలను దివ్యాంగులు అందరూ కూడా ఉపయోగించు కోవాలని కోరారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవించుకోవడం మనందరి బాధ్యతగా చెప్పారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులకు అందే ప్రయోజనాలని పలు సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఇటీవలే దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం వచ్చిన నోటిఫికేషన్ లో భాగంగా అర్హత కలిగిన దివ్యాంగులను జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలోఎంపిక చేయడం జరిగిందని, త్వరలో ఎంపిక చేసిన దాని ఆధారంగా వారికి పరికరాలు అందిస్తామని తెలిపారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ, ఫిబ్రవరి 2025 వరకు దివ్యాంగుల కొరకు సదరం సర్టిఫికెట్ ఇచ్చారని ఆ తదుపరి అనగా మార్చ్ 2025 నుండి సదరం బదులు యూ డి ఐ డి ( యూనిక్ డిజబులిటీ ఐడెంటిటీ కార్డు) జారీ చేస్తున్నామని తెలిపారు. ఇందులో ఇంతకుముందు ఏడు రకాల వైకల్యాలు ఉండేవని ఇప్పుడు అవి 21 రకాలుగా మార్పు చేసి యు డి ఐ డి ఇస్తున్నామని తెలిపారు. వైకల్యం కలిగిన దివ్యాంగులు మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని ఎంజీఎం హాస్పిటల్ మరియు రీజనల్ కంటి హాస్పిటల్ నందు డాక్టర్ల ద్వారా అర్హత కలిగిన వారికి ప్రాసెస్ చేయడం జరుగుతుంది. వారికి పోస్టు ద్వారా యూ డి ఐ డి కార్డు రావడం జరుగుతున్నది. దీనిని వైకల్యం కలిగిన దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని యు డి ఐ డి కార్డు పొందాలని తెలిపారు. సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ ప్రతి జిల్లా లోని ఒక హాస్పటల్ కి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని, అందులో భాగంగా వరంగల్ జిల్లాలోని దివ్యాంగుల కొరకు ఎంజీఎం హాస్పిటల్ లోని ఒక భవనంలో ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి వీటిని ఉపయోగిస్తామని తెలిపారు. దీనికోసం గౌరవ కలెక్టర్ గారితో మరియు ఎంజీఎం సూపరిడెంట్ గారితో మాట్లాడి ఉపయోగిస్తామని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలోని దివ్యాంగులు దివ్యాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసే దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలలో చేరాలని, అందులో ఉన్నవారికి మాత్రమే బ్యాంకు ద్వారా లోన్లు మంజూరు చేపించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు. జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులకు వరంగల్ జిల్లాలోని విశిష్ట సేవలు అందిస్తూ పలువురికి ఆదర్శంగా ఉన్న ఆరుగురు దివ్యాంగులకు సన్మానం చేయడం జరిగింది. 29. రోజున నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి రెండవ బహుమతుల ప్రధానం చేశారు. జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు , డీఈవో రంగయ్య నాయుడు, డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సాత్విక, లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలీ రాజు, అనిల్ కుమార్ , పిడి మెప్మా రేణుక ఇతర జిల్లా అధికారులు మరియు సిబ్బంది, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, డి ఆర్ డి ఏ సిబ్బంది, జిల్లా దివ్యాంగుల కమిటీ మెంబర్లు, పలు దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, దివ్యాంగ విద్యార్థులు, జిల్లా నలుమూలల నుండి దాదాపు 500 మంది దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# సర్పంచ్ అభ్యర్థి పై ఎన్నికల అధికారులకు పిర్యాదు



**ములుగు/వెంకటాపూర్,డిసెంబర్03(జనం సాక్షి):**స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వెంకటాపూర్ మండలంలో రెండో విడత నామినేషన్ల ప్రక్రియ కొనసాగిన విషయం తెలిసిందే. కాగా, బుధవారం వెంకటాపూర్ మండలంలో ఎన్నికల అధికారులు స్క్రూటీని కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన పోషాలు సర్పంచ్ అభ్యర్థి గా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ పత్రాల్లో ఎన్నికల నియమాల ప్రకారం స్థిర ఆస్తుల, నేర చరిత్ర ను సెల్ఫ్ అఫడవిట్ లో తెలియజేయాల్సి ఉండగా,అందుకు విరుద్ధంగా తన నేర చరిత్ర ను గోప్యత పాటించాడు. ఆ విషయం తెలుసుకున్న మిగతా సర్పంచ్ అభ్యర్థులు బుధవారం వెంకటాపూర్ మండల కేంద్రం చేరుకొని పోషాలు పై లిఖితపూర్వకంగా ఆర్ఓ కి ఫిర్యాదు చేయడంతో పాటు ఆయన చరిత్రకు సంబంధించిన పూర్తి ఆధారాలను అందజేశారు. అయినప్పటికీ సంబంధిత ఎన్నికల అధికారులు అదేమీ పెద్ద నేరం కాదన్నట్టుగా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .నామినేషన్ పత్రంలో తన నేరచరిత్రను పొందుపరచక పోవడం నేరమని ఎన్నికల నియమాలి ప్రకారంగా ఎన్నికల సంఘం అధికారులను తప్పుదోవ పట్టించడమేనని పేర్కొన్నారు. అయినప్పటికీ ఎన్నికల అధికారులు పోశాలుకు ఎందుకు మద్దతిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.ఆర్వో ఈ అంశంపై చర్యలు తీసుకోకపోతే ఆర్డీవో తో పాటు జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు వారు వెల్లడించారు.అవసరమైతే ఈ అంశంపై కోర్టుకు కూడా పోయేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మిగతా సర్పంచ్ అభ్యర్థులు పేర్కొంటున్నారు. వాస్తవానికి ఒక అభ్యర్థి పై ఎలిగేషన్ వచ్చిందంటే మండల స్థాయి అధికారి ఎంపిడిఓ తో పాటు స్థానిక ఎస్సై పిలిపించి సదరు అభ్యర్థి నేర చరిత్రకు సంబంధించిన వివరాలను సేకరించాల్సి ఉంటుందని అలా కాకుండా ఎన్నికల అధికారులు సొంత నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు.ఆరోపణ నేపథ్యంలో సదురు అభ్యర్థి ఎలాంటి కేసులు లేవని సర్టిఫికెట్ చెప్పకు ఒడా తాత్సారం చేయడం సరికాదని వారు మండిపడ్డారు.ఏదేమైనా వెంకటాపూర్ మండలంలో ఈ అంశం బుధవారం చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ అభ్యర్థి పోశాలు పై రేగొండ, ఘనపూర్, హసన్ పర్తి, కేయూ, ఎనమాముల పోలీస్ స్టేషన్లలో పలు కేసులు ఉన్నాయని,పలుమార్లు జైలుకు సైతం పోయి వచ్చాడని తోటి అభ్యర్థులు ఆరోపిస్తున్నారు.

# సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సాయిబాబా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. భూపాలపల్లి పట్టణం కారల్ మార్క్స్ కాలనీ లోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో 11వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ లు ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. పూజారులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.స్వర్గీయ ఆదినారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యేభూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్, స్వర్గీయ మొగిలిశెట్టి ఆదినారాయణ విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ముఖ్య నాయకులు హాజరు కాగా, వారితో కలిసి విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం ఆదినారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదినారాయణ ఇరవై ఏళ్లుగా సుదీర్ఘకాలం పాటు పంబాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రజాసేవకు పునీతుడైన గొప్ప వ్యక్తి అని ఎమ్మెల్యే కొనియాడారు. పంబాపూర్ గ్రామాభివృద్ధికి బాటలు వేసిన నిరంతర శ్రామికుడు ఆదినారాయణ అని అన్నారు.అనంతరంవారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేతో కొద్దిసేపు ముచ్చటించారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం వహించ వద్దు

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

## కొనుగోలు కేంద్రాలను పరిశీలన



**మల్హర్, డిసెంబర్03(జనం సాక్షి)**కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు ఆలస్యం లేకుండా తరలించాలనీ, కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం మల్హార్‌రావు మండల పరిధిలోని రుద్రారం, యడ్లపల్లి, కొయ్యూరు, కొండంపేట్, వల్లంకుంట, తాడిచర్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డీసీఎస్ఓ కిరణ్‌కుమార్, తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.సందర్భన సందర్భంగా అదనపు కలెక్టర్ పలు సూచనలు, ఆదేశాలు చేశారు. పీపీసి కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ ఎఫ్ఏక్యూ గ్రేడ్ వరి మాత్రమే కొనుగోలు చేయాలని ఇన్‌చార్జీలను ఆదేశించారు. తక్కువ ప్రమాణాల ధాన్యాన్ని స్వీకరించరాదని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు ఆలస్యం లేకుండా తరలించాలనీ, కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు చెల్లింపుల పురోగతిట్యాబ్‌లో ప్రతిరోజూ తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఆలస్యం లేదా తప్పిదాల కోసం సంబంధిత ఇన్‌చార్జ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.రోజువారీ కొనుగోలు గణాంకాలు నోటీసు బోర్డు మీద స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.పర్చేజ్ రిజిస్టర్, రైతుల సమాచార రిజిస్టర్‌లను సక్రమంగా, ప్రతిరోజూ అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు.రైతులకు అవసరమైన సదుపాయాలుపీపీఎసీల వద్ద తాగునీరునీడ, కొలతల యంత్రాలు, పారదర్శక తూకం పరికరాలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఇన్‌చార్జీలకు స్పష్టం చేశారు. కొనుగోలు కార్యక్రమంలో పారదర్శకత, సత్వర స్పందన, రైతులకు సేవాభావం పిపిసీ ఇన్‌చార్జీల ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

## బిజెపి నేత ఖాళీ ప్రసాదరావు



**నడికూడ, డిసెంబర్ 3 (జనం సాక్షి):**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసి చివరకు17 శాతం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందనిబీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా బుధవారం రోజున పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలోని వరికోల్, రాయపర్తి, నడికూడ, రామకృష్ణాపూర్ గ్రామాల సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేయించారు.అనంతరం కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూగ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమని, అందుకే పరకాల నియోజకవర్గం బిజెపి సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. గ్రామ వార్డు మెంబర్ స్థాయి నుండి జెడ్పీటీసీ వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని, సక్రమంగా వినియోగించడం లేదని ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. స్థానిక ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు సూచించారు .గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయడానికి మెజార్టీ గ్రామ పంచాయతీలను గెలిపిం చడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**నడికూడ, డిసెంబర్ 3 (జనం సాక్షి):**మండల వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికలలో భాగంగా పలు గ్రామాలలో నామినేషన్ల ప్రక్రియను బుధవారం రోజున ఎన్నికల అధికారులు పరిశీలించారు. నడికూడ, కంఠాత్మకూర్, కౌకొండ క్లస్టర్లలో ఏర్పాట్లను అసిస్టెంట్ డిప్యూటీ ఎలక్షన్ అథారిటీ జెడ్పి సీఈవో బి. రవి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. నారాయణ, ఎంపీడీవో రామకృష్ణ, ఎమ్మార్వో రాణి, ఎంపీ ఓ మార్గవీ రెడ్డి, పంచాయతీ కార్యదర్శిలు భార్గవి, నాగరాజు, స్వప్న, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**చెన్నారావుపేట, డిసెంబర్ 3 (జనం సాక్షి):** నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యశారద సందర్శించారు. చెన్నారావుపేట మండలంలో బుధవారం సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. మండలంలోని ఉప్పరపల్లి క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న ఎన్నికల అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఇబ్బంది పాల్గొన్నారు.




# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఆత్మకూరు సిఐ సంతోష్

**ఆత్మకూర్, డిసెంబర్ 3 (జనం సాక్షి):** సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించిన సిఐ సంతోష్ యువకులు పోలీసులు చెప్పిన విషయాన్నీ ఎంతో ఆసక్తిగా విన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేస్తే వెంటనే పోలీసులను ఆశ్రాయించాలని ఆత్మకూరు సిఐ సంతోష్ ప్రజలకు సూచించారు.



# పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 3 (జనం సాక్షి)** పులుల సంరక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు కాగజ్ నగర్ అటవీశాఖ డివిజనల్ అధికారి సుశాంత్ బోబడే తెలిపారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ డివిజన్ అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్డిఓను జనం సాక్షి ప్రతినిధి ప్రత్యేక ఇంటర్వ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా పులుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, పులుల దాడుల్లో మృతి చెందిన వారికి ప్రభుత్వ పరంగా అందిస్తున్న నష్ట పరిహారం గురించి వివరించారు. పులి దాడులో మృతి చెందితే బాధిత కుటుంబీకులకు తక్షణమే రు.10 లక్షలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు, వ్యవసాయ భూమి లాంటివి బాధిత కుటుంబాలకు అందించాల నే నిబంధన ఏది లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.అలాగే వన్య ప్రాణుల కు ఎవరైనా హాని తల పెడితే శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. వ్యవసాయదారుల పంటలకు పందులు నష్టం కలిగిస్తే నష్టపరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. అటవీశాఖ, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నిర్వహిస్తామని, తదనుగుణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. అలాగే పులి దాడిలో చనిపోయిన పశువులకు పశుసంవర్ధక శాఖ డాక్టర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని వివరించారు. కాగజ్ నగర్ డివిజన్ లో 5 ప్లస్ ఆర్ మైనస్ పుల్యుల సంఖ్య ఉన్నట్లు పేర్కొన్నారు. దాని అర్థం 7 లేదా 3 పులులు ఉండవచ్చని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. మహారాష్ట్ర మీదుగా కాగజ్ నగర్ డివిజన్ అడవుల్లోకి తరచుగా పులులు వచ్చిపోతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సిర్పూర్ టి రేంజ్ పరిధిలోని ఇటిక్యాల పహాడ్, కాగజ్ నగర్ అటల్ శాఖ రేంజ్ పరిధిలోని కడంబ స్థావరాలుగా పులులు ఆవాసం ఏర్పాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ టైగర్ కారిడార్, కవ్వాల్ టైగర్ కారిడార్, మహారాష్ట్రలోని తాడోబా టైగర్ కారిడార్ల మధ్య పులులు సంచరిస్తున్నట్లు ఎఫ్ డి ఓ సుశాంత్ తెలిపారు. డివిజన్ పరిధిలోని సిర్పూర్ టి రేంజ్ పరిధిలోని హరిణి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. సందర్శకులు పార్కును సందర్శించే వీలు కలిసిందని అన్నారు.కూడా హాని కలిగించవద్దని కోరారు. రైతులు, పశువుల కాపర్లు ఉదయం 10: గంటలతర్వాత, సాయంత్రం 4 గంటల లోపు వ్యవసాయ పనులు పూర్తి చేసుకుని ఇండ్లకు చేరుకోవాలన్నారు. పశువుల కాపర్లు అడవుల్లోకి వెళ్ళరాదని పూజించారు. రైతులు, కూలీలు వ్యవసాయ క్షేత్రాల్లో గుంపులు గుంపులుగా ఉండి పనులు చేసుకోవాలని సూచించారు.

# గ్రామాల అభివృద్ధి తమ ధ్యేయం



**కాసిపేట డిసెంబర్ 3 (జనం సాక్షి )** కాసిపేట మండలంలోని గ్రామాల అభివృద్ధి తమ ధ్యేయమని ఓరియంట్ అధాని సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం అధ్యక్షుడు సత్యపాల్ రావు అన్నారు కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులకు సర్పంచ్ అభ్యర్థులుగా కేటాయించినట్లు దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు తెలిపారు. బుధవారం మండలంలోని ధర్మారావు పేట లోని తన స్వగృహంలో మండలంలోని 13 గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 ఏళ్లుగా పార్టీకి కట్టుబడి సేవ చేసిన వారికి సర్పంచులుగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు మా తండ్రి రఘుపతిరావు కాలం నుంచి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలను మరచిపోలేదని అందుకే వారిని బలపరచడం జరిగిందన్నారు మండలంలో మా కుటుంబాన్ని ప్రజలు కార్యకర్తలు ఎల్లప్పుడూ ఆదరించడం జరుగుతుందని, భారీ మెజార్టీతో తమ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వేముల కృష్ణ,మాజీ ఎంపిటిసి పార్వతి మల్లేష్, సిద్ధం తిరుపతి, శేఖర్ రావు, కనకరాజు, కోడప అనంతరావు, తదితరులు పాల్గొన్నారుగ్రామాల అభివృద్ధి ధ్యేయం

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**ఏటూరునాగారం,డిసెంబర్ 03(జనంసాక్షి).** బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి వెంకట స్వామి గౌడ్, గడ్డం చంద్రమౌళి లను ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గులాబీ కండువా కప్పిపార్టీ లోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన వారిని ఎవరినైనా కంటికి రెప్పలా కాపాడుకుంటామని, కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎన్నో ప్రజల గుండెల్లో మెదిలాయని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి ఒకటి కూడా అమలు చేయకపోవడంతో ప్రజలకు ఆ పార్టీ కార్యకర్తలు కూడా అసహ్యించుకుంటున్నారని ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. తాళ్లపల్లి వెంకటస్వామి, గడ్డం చంద్రమౌళి ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 సంవత్సరాలు నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాము కానీ ప్రజలకు ఏమి న్యాయం జరగలేదు, కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మంచి పని చేశారని ఇప్పుడు అదే బాటలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారని తాళ్లపల్లి వెంకటస్వామి గౌడ్, గడ్డం చంద్రమౌళి అన్నారు. లక్ష్మణ్ బాబు నాయకత్వాన వారి సతీమణి కాకుల మర్రి శ్రీలత భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పనులను వేగవంతం చేయాలని తహసీల్దార్

**పెద్దవంగర డిసెంబర్ 03(జనం సాక్షి )** ధాన్యం కొనుగోలు పనులు వేగవంతం చేయాలని తహసీల్దార్ వినోద్ కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు పనులను వేగవంతం చేయాలని రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని. హమాలీలు అందుబాటులో ఉండాలని కొనుగోలు సెంటర్ యజమాన్యానికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భూక్యా లస్కర్, రైతులు ముద్దసాని రవి, మల్లయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు..



# ఐక్యతతోనే హక్కుల సాధన



**ములుగు ప్రతినిధి,డిసెంబర్ 03(జనంసాక్షి).** సకల సామాజిక రంగాల్లో పెరిక కుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి ముత్తయ్య విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో బుధవారం జరిగిన పెరిక కుల ములుగు జిల్లా సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెరిక కుల ఐక్యతతోనే హక్కులు సాధించవచ్చని, ప్రభుత్వ సహకారంతో తెలంగాణలో ప్రతి జిల్లా కేంద్రంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనాలను నిర్మించడమే లక్ష్యంగా రాష్ట్ర సంఘం పనిచేస్తుందని అన్నారు. వ్యవసాయ రంగం పునాదిగా జీవనం కొనసాగిస్తున్న పెరిక కులస్తులు ఇటీవలి కాలంలో రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని, పెరిక కులస్తు లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ సదస్సులో పాల్గొన రాష్ట్ర అధికార ప్రతినిధి సాయిని నరేందర్ మాట్లాడుతూ రానున్న కాలమంతా బి.సి శఖమని, పెరిక కులస్తులు సామాజిక చైతన్యంతో రాజకీయ వాటా సాధించాలని, సకల అభివృద్ధికి రాజకీయాలు పునాదని అలాంటి రాజకీయాల్లో, సామాజిక ఉద్యమాల్లో పెరిక కులస్థుల అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 80 ఏండ్లు కావస్తున్నప్పటికీ బి.సి లు మౌళిక రంగాల్లో వెనకబడ్డారని, రాజకీయాల్లో వాటా దక్కడం లేదని, చట్ట సభల్లో సమాన వాటా లేదని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బి.సి రిజర్వేషన్ల కోసం జరిగే పోరులో పెరిక కులస్తులు ముందుండాలని పిలుపునిచ్చారు. ములుగు జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులుగా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన పల్నాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సాయిని శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా ధర్మపురి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా పూజారి సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోబడిన పల్నాటి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ములుగు జిల్లాలోని పెరిక కులస్థుల ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మించి పెరిక విద్యార్థులకు చేదోడుగా నిలుస్తానని అన్నారు. వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతంలో బి.సి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. త్వరలోనే ములుగు జిల్లా పూర్తి కమిటీని నియమించి భారీ బహిరంగ సభ పెడతానని అన్నాడు. కొత్తగా ఎన్నికైన జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులు సంగని మల్లేశ్వర్, లక్కర్సు ప్రభాకర్ వర్మ, ధనేకుల కృష్ణ, కోట మల్లికార్జున్, కర్రే సురేందర్, చిడెం మోహన్ రావు, దిడ్డి మోహన్ రావు, సంగని హరికిషన్, గంప నాగరాజు, శ్రీధర్ల జగదీశ్వర్, నట్టే మోహన్ రావు, కానుగంటి శ్రీనివాస్, అంకత మల్లికార్జున్ రావు, బియ్యాని శివకుమార్ బోడకుంటి సుధాకర్ లు అభినందనలు తెలిపారు.

## మొక్కజొన్న బకాయిలు విడుదల చేయాలని వినతి.నిర్మల్ ఏఎమ్ సి చైర్మన్ సోం భీంరెడ్డి



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్3,(జనంసాక్షి)** నిర్మల్ జిల్లాలో పీఏసీఎస్, ఎఫ్ఏసీఎస్, మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన మొక్కజొన్న బకాయిలు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావుతో కలిసి బుధవారం జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్నకు సంబంధించి రూ. 20 కోట్లు బకాయి చెల్లింపులు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే విడుదల చేయాలని కోరారు. స్పందించిన సుదర్శన్ రెడ్డి సీఎం పేషిలో మాట్లాడి రైతుల ఖాతాల్లో వారం రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# దివ్యాంగులు మానసిక ధైర్యాన్ని కోల్పోవద్దు



## జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 03 (జనం సాక్షి)**వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన ఆటోనగర్, వరంగల్ లోని లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగాజరుపుకున్నారు.ఈ సంధర్భంగా అంధ విధ్యార్థులకు బ్రెయిలీ లిపి పేపర్లను, బిస్కట్లను అందించడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ "అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. దివ్యాంగులకు న్యాయస్థానం ఏవిధంగా తోడ్పడుతుందో వివరించారు. దివ్యాంగుల హక్కులు అందరితో సమానంగా ఉంటూ, కొన్ని ప్రత్యేకమైన హక్కులను కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఎటువంటి వైకల్యం కలిగి ఉన్నా సరే వారందరికీ ఉన్నత చదువుల కోసం 5 శాతం, ప్రభుత్వ ఉద్యోగాలలో 4 శాతం ప్రభుత్వేతర ఉద్యోగాలలో 5 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. దివ్యాంగులు అయినంత మాత్రాన ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ఉద్యోగాలలో అనర్హులుగా నిర్ధారించడానికి వీలు లేదు. ప్రతీ న్యాయస్థానాలలో దివ్యాంగులకు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లను (వీల్ చైర్లు, టాయిలెట్స్ తదితర) అందుబాటులో ఉంచడం జరిగింది. దివ్యాంగులకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదిని సమకూర్చి, వారి కేసులను ఉచితంగా వాదించే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులు ఎటువంటి మానసిక ఒత్తిడిలకు గాని మరేయితర వేధనలకు గురికాకూడదని, మానసిక ధైర్యాన్ని కోల్పోకూడదని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులు అధిక ప్రతిభ గలవారని, మిగతా వాళ్లతో వాళ్లు తక్కువ కాదని నిరూపించాలని తెలిపారు. ఎటువంటి సహాయ సహకారాలకైననూ న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చునని తెలియజేశారు. దివ్యాంగులకు ప్రత్యేకమైన క్రీడలు, పోటీలు ఉన్నందున, వాటిలో చురుకుగా పాల్గొని, తమ ప్రతిభను చూపాలని తెలిపారు.ఈ సందర్భంగా అంధ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను చూసి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ పాండు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాసరావు, లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ మేనేజ్మెంట్ మణిశంకర్, ప్రిన్సిపల్ కళ్యాణి, టీచర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను సందర్శించిన కేంద్ర మాజీ సమాచార శాఖ కమీషనర్



**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 3(జనంసాక్షి):**ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలి పూర్వ విధ్యార్థి కేంద్ర మాజీ సమాచార శాఖ కమీషనర్ మాడభూషి శ్రీధర్ తన పూర్వ పాఠశాల సందర్శించాడు.ఎల్ బి నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలి లో 55సంవత్సరాల క్రితం ఈ పాఠశాల విధ్యార్థినీ అని తన గత స్మృతులు గుర్తు చేసుకున్నారు.పదవ తరగతి విధ్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు.తాము చదువుకునె రోజులలో మీరు కూర్చున్నటువంటీ డెస్క్ బల్లలు లేవని... పాఠశాలకు డెస్క్ బల్లలు డోనెట్ చేసిన వన్నాల ఖన్నాను అభినందించినారు .ప్రధానోపాధ్యాయులతోను,ఉపాధ్యాయులతో చర్చించలో బాగంగా ఇపుడు పాఠశాలకూ కావలసిన సౌకర్యాల గురించి చర్చించారు.అత్యంత అవసరమైన దానిని త్వరలో సమకూరుస్తామని అన్నారు.కోతుల బెడద నివారణ కోసం అత్యవసరమైన గ్రిల్ ఏర్పాటు,గాంధి విగ్రహం,ప్రహరి గోడ ఎత్తు పెంచడం కోసం కృషి చేస్తానని అన్నారు.ఉపాధ్యాయులు సూచించిన పేద విధ్యార్థులకు స్కాలర్ షిప్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో అందివ్వడం కొరకు ముందుకు వచ్చారు. పాఠశాల గ్రంధాలయానికి తాను వెయ్యి పుస్తకాలు రాక్స్ తో సహ అందచేస్తానని అన్నారు. తనకు తెలిసిన ఫౌండేషన్ వారీ సహకారముతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.మాడభూషి శ్రీధర్ సీనీయర్ పాత్రీకేయులని, భారతీయ విద్యావేత్త అని,ప్రస్తుతం మహీంద్రా విశ్వ విద్యాలయం లోని స్కూల్ ఆఫ్ లా డీన్ గా పనిచేస్తున్నారని,గతంలో హైదరా బాద్ లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా లో ప్రోఫేసర్ గా,బెన్నట్ యూనివర్సిటి లో డీన్ గా పని చేశారని,కేంద్ర మరొక పూర్వ విధ్యార్థి డాక్టర్ కొణతం కృష్ణ తన ప్రసంగంలో మాడభూషి శ్రీధర్ గురించి మట్లాడారు.డాక్టర్ కొణతం కృష్ణ సహాకారం తో తాను తను చదువుకున్న పాఠశాల సందర్శించగలిగానని అన్నారు.తనకు ఈ అవకాశం ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బి వి ఎన్ స్వామికి ఉపాధ్యాయులకు మాడభూషి శ్రీధర్ ధన్య వాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయబాలరెడ్డి,కనకయ్య,బిక్ష పతి,రయ్యాల శ్రీధరాచార్యులు,దేవేందర్,మోహన్,బాష్కర్ తదితరులు పాల్గోన్నారు.దాదాపు గంట నుండి రెండు గంటల వరకు పాఠశాల పూర్వ విధ్యార్థిగా మధురమైన తన పాఠశాల పకాలను గుర్తు తెచ్చుకున్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**ఏటూరునాగారండిసెంబర్ 03(జనంసాక్షి).**జడ్పీహెచ్ఎస్ ఏటూరునాగారం పాఠశాల ఆవరణలో ఉన్న భవిత సెంటర్ లో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు జరిపారు. దివ్యాంగులకు వివిధ కేటగిలలో ఆటలు ఆడిపించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీనివాస్ హాజరై థామస్ అల్వా ఎడిసన్, ఐన్స్టీన్ వంటి గొప్ప మహానుభావుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేటర్స్ స్వరూప, రమేష్, సతీష్, సిఆర్పిలు శ్రీధర్, సత్యారావు, విజయ్, ఎస్టీ హాస్టల్ బాయ్స్ ఏటురునాగారం వార్డెన్ మనోజ్ కుమార్,పాల్గొన్నారు.ఎంపీడీఓవిద్యార్థులకుబహుమతులుఅందజేశారు.

# 3 వ దఫా ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం

### 1 08 జిపిలు,938 వార్డులకు ఎన్నికలు

### మీడియాను అనుమతించని అధికారులు



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 3 (జనం సాక్షి)** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లో మూడో దఫా గ్రామపంచాయతీలో ఎన్నికలకు నామినేషన్లు బుధవారం ప్రారంభ మయ్యాయి. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో, జిల్లా పోలీసు అధికారి నితికా పంత్ పర్యవేక్షణలో నామినేషన్లు. కొనసాగాయి. జిల్లాలో నీ ఆసిఫాబాద్ డివిజన్ లో గల ఆసిఫాబాద్, రెబ్బన, తీర్యాని మండలాలు, కాగజ్ నగర్ డివిజన్ లో గల కాగజ్ నగర్ మండలంలో క్లస్టర్ కేంద్రాల్లో నామినేషన్లను ఎన్నికల అధికారులు స్వీకరించారు. ఈనెల 17 వ తేదీన మూడో దఫా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 108 గ్రామ పంచాయతీల గల 938 వాడు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు . నామినేషన్ కేంద్రాల్లో 100 మీటర్ల దూరంలో వాహనాలను పోలీసులు నిలిపివేస్తున్నారు. నామినేషన్ కేంద్రాల్లో ఫోటోలు వీడియోలకు అనుమతి లేదని, అలాగే మీడియాను సైతం అధికారులు అనుమతించడం లేదు. నామినేషన్ కేంద్రాలను డిఎల్పిఓ హరి ప్రసాద్, ఎంపీడీవో ఉజ్వల కుమారులు సందర్శించారు.

# సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే

### మాజీ మంత్రి దయాకర్ రావు

### కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్ లో చేరిక



**పాలకుర్తి, డిసెంబర్ 03(జనంసాక్షి)** ఈ నెల 17న జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుస్తుం దని సర్వేలు చెబుతున్నాయని. మాజీ మంత్రి ఎర్రబెలి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాల యంలో తొర్రూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, శాతాపురం గ్రామానికి చెందిన బీజేపీ శ్రేణులు మాజీ మంత్రి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పంచాయతీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేసి అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. 420 ఎన్నికల హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. ముఖ్యంగా మహిళలను, రైతులను, విద్యావంతులను, నిరుద్యోగులను సీఎం రేవంత్రెడ్డి మోసం చేశాడని ధ్వజమెత్తారు. యూరియా కొరత సృష్టించి ఒక్క బస్తా యూరియా కోసం రోజుల తరబడి నిలబడుతున్న దుస్థితి రాష్ట్రంలో దాపురించిందని విమర్శించారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ చేరిన వారిలో పసులాది యాకస్వామి. ఎల్లయ్య, ఆంజయ్య. వెంకటమ్మ లు చేరారు.ఈ కార్యక్రమంలో మాచెర్ల మాజీ సర్పంచు నాయిన మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా సర్పంచ్ నామినేషన్ ఉపసంహరించుకున్నా



**రాయపర్తి,డిసెంబర్ 03(జనంసాక్షి):**రాయపర్తి మండలంలోని బాల్ నాయక్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేసిన బానోత్ సరోజన బుధ వారం స్వచ్ఛందంగా నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ పరిస్థితులు బాగా లేక సర్పంచ్ నామినేషన్ స్వతహాగా ఉపసంహరించుకున్నట్లు ఎవరి ప్రోత్బలంలేదని తెలిపారు.

## మొదటి రోజు జోరు కనిపించని నామినేషన్‌లు

**ఆత్మకూరు, డిసెంబర్ 3 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలంలోని చౌళ్లపెల్లి, హౌస్ బుజుర్గు, కటాక్షపూర్, కొత్తగట్టు, నాగయ్య పల్లి నీరుకుళ్ళ గ్రామపంచాయతీలలో సర్పంచ్ కి ఒక్కొక్క నామినేషన్ మొత్తము ఆరు నామినేషన్లు దాఖలు కాబడినవి. కామారంలో 5, కటాక్షపూర్ లో 7, కొత్తగట్టు లో 5 నీరుకుళ్ళ లో 2 వార్డు సభ్యులకు నాగయ్య పల్లి లో ఒకటి మొత్తము 20 నామినేషన్లు దాఖలు కాబడినవి.

# లయన్స్ క్వెస్ట్ టీచర్స్ ట్రైనింగ్ వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభం



**భైంసా, డిసెంబర్ 03 (జనం సాక్షి ) :** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో భైంసాలోని కత్గాం గ్రామం వేదం తపోవన స్కూల్ లో లయన్స్ క్వెస్ట్ స్కిల్స్ అండ్ అడోలెసెన్స్ టీచర్స్ ట్రైనింగ్ వర్క్‌షాప్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్, డైమండ్ లయన్స్ క్లబ్ బాసర్ సంయుక్తంగా నిర్వహించాయి. ముఖ్య అతిథిగా 320 డీ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి ఎం జె ఎఫ్. ఎల్ ఎన్. అమర్నాథ్ రావు దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ ఎల్ ఎన్. మర్రి ప్రవీణ్, ప్రోగ్రామ్ చైర్మన్ ఎల్ ఎన్ . వి. వెంకటరమణ రాజు, ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ ఎల్ ఎన్ డా. లక్ష్మీ మూర్తి (ఎల్ సి ఐ పి) ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎల్ ఎన్. వడేకర్ లక్ష్మణ్, ప్రెసిడెంట్ ఎం జె ఎఫ్ లు ఎం జె ఎఫ్ ఎల్ ఎన్ . కదం మోహన్ రావు పటేల్, ఎం జె ఎఫ్. ఎల్ ఎన్ భోస్లే నందకిశోర్, డా. ముత్యం రెడ్డి, శ్రీ శేషారావు పటేల్ మరియు వేదం స్కూల్ స్పాండెంట్ డా. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మొత్తం 15 స్కూళ్ల నుండి 30 కంటే ఎక్కువమంది టీచర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. గవర్నర్ అమర్నాథ్ రావు మాట్లాడుతూ లయన్స్ క్వెస్ట్ ప్రోగ్రామ్ టీచర్లు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అత్యంత ఉపయోగకరమైనదని, పాల్గొనే ప్రతి స్కూల్ ఈ శిక్షణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. లయన్స్ క్వెస్ట్ ప్రపంచవ్యాప్తంగా 100 కి పైగా దేశాల్లో అమలవుతున్న సామాజిక–భావోద్వేగ విద్య కార్యక్రమం. ఈ ప్రోగ్రామ్ లైఫ్ స్కిల్స్, విలువల విద్య, యౌవన దశ అవగాహన, క్లాస్‌రూం నిర్వహణ, విభేదాల పరిష్కారం, పాజిటివ్ డిసిప్లిన్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వం, టీమ్‌వర్క్ వంటి అంశాలపై శాస్త్రీయంగా రూపొందించబడింది. ఈ శిక్షణ ద్వారా టీచర్లు సానుకూల క్లాస్‌రూం వాతావరణం సృష్టించడం, విద్యార్థుల భావోద్వేగ అవసరాలు అర్థం చేసుకోవడం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చేయడం వంటి అంశాలను నేర్చుకుంటారు. వర్క్‌షాప్‌లో క్రియాత్మక కార్యక్రమాలు, గ్రూప్ చర్చలు, పాత్రధారణలు, కేస్ స్టడీలు ప్రాయోగిక అమలు మాడ్యూల్స్ నిర్వహించబడుతున్నాయి. ట్రైనర్ డా. లక్ష్మీ మూర్తి అనుభవం పాల్గొనే టీచర్లకు విశేష ప్రేరణ కలిగిస్తోంది. కార్యక్రమం సందర్భంగా టీచర్స్ మాన్యువల్స్ మరియు స్టూడెంట్స్ వర్క్‌బుక్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. లయన్స్ క్వెస్ట్ ప్రోగ్రామ్ విద్యా నాణ్యతను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం రేపటితో కొనసాగుతుంది.

## జాతీయ రహదారిపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి

సకాలంలో గా పూర్తి చేయాలని అన్నారు. గుంతల రోడ్ల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లను సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని తెలిపారు.రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పనులు చేపట్టాలని,మినీ ట్యాంక్ బండ్ నుంచి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లే మార్గంలో ఫుట్ పాత్ కు మరమ్మత్తులు చేయాలని,పట్టణంలో నిరంతరం మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని అలాగే రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటాలని సూచించారు.ఆటో స్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు కలెక్టర్ హామీ ఇచ్చారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇటీవలి నిర్మాణం పూర్తయిన మినీ ట్యాంక్ బండ్ పార్కును పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

## ప్రతి సబ్ స్టేషన్‌లో ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాటుకు చర్యలు

ఆదేశించారు.ప్రతీ ఒక్కరూ భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిఈ ఆపరేషన్ ఘనపూర్ బి సారయ్య, డిఈ ఎంఆర్టి విజయ్ కుమార్, ఏడిఈ టెక్నీకల్ భద్రయ్య, ఏడిఈ ఆపరేషన్ ఘనపూర్ పి రణధీర్ రెడ్డి, ఏఈ టెక్నీకల్ ఎం శ్వేత, ఏఈ ఆపరేషన్ ఘనపూర్ టౌన్ పి శంకర్,సబ్ ఇంజనీర్ పి సాధన,బి హరిత, సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ ఓ యాదగిరి, లైన్మెన్ వాసం శ్రీధర్, అన్వర్ పాషా,రాజు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన పెద్దవంగర నూతన తహసీల్దార్ వినోద్ కుమార్



**పెద్దవంగర డిసెంబర్ 03(జనం సాక్షి) :** నూతన తహసీల్దార్ గా బలభద్ర వినోద్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన తహసీల్దార్ మహేందర్ ఏసిపి అధికారులకు పట్టుబడడంతో ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆర్ ఐ భూక్యా లస్కర్, కార్యాలయ ఉద్యోగులు స్వరూప, అయ్యప్ప రెడ్డి, రోహిత్, మధు, జి పి ఓ లు, పుష్పగుచ్చం అందించారు. శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం తహసీల్దార్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. మండల వాసులకు భూభారతి, ఇతర సర్టిఫికెట్లు, వివిధ అవసరాల కోసం వచ్చేవారు నేరుగా తనను కలవొచ్చని మెరుగైన సేవలను అందేలా తన వంతు సహకారం అందిస్తానని వినోద్ కుమార్ చెప్పారు..

## మూడో విడత సర్పంచ్ నామినేషన్లు షురూ




**శాయంపేట ,డిసెంబర్ 3 (జనం సాక్షి) :** శాయంపేట మండల కేంద్రంలో మూడో విడత సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ల ప్రక్రియ షురూ అయింది. మూడో విడత సర్పంచ్ ఎలక్షన్ల ప్రక్రియ డిసెంబర్ 3న మొదలై డిసెంబర్ 5న ముగుస్తుంది. శాయంపేట మండల లో 24 గ్రామ పంచాయతీలు ఉండగా, 6 నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు సర్పంచి నామినేషన్లు 30, వార్డు మెంబర్ నామినేషన్లు 29 వచ్చాయని ఎంపీడీవో పణిచంద్ర తెలిపారు.

## అతివేగంగా నడిపిన లారీ డ్రైవర్‌పై కేసు

**ఎస్సై పవన్ కుమార్**

**మహదేవపూర్, డిసెంబర్ 3 (జనంసాక్షి) :** ఇసుక క్వారీలకు వెళ్తున్న లారీ డ్రైవర్లు అతివేగముగా అజాగ్రత్తగా హై స్పీడ్ తో నడుపుతున్న లారీ డ్రైవర్ల పై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు. భూపాల్ పల్లి జిల్లా జంగేడు గ్రామానికి చెందిన మల్లాడి మహేందర్ రెడ్డి అను లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా లారీని నడిపినందున అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై పవన్ కుమార్ అన్నారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 03 ( జనం సాక్షి ) :** జనగామ జిల్లా లో గతంలో పని చేసిన కలెక్టర్ తో పాటుగా డిఆర్డీఏ అధికారులపై స్థానిక స్టేషన్గన్పూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినందున పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ, జాతీయ కార్యాలయం ఇన్చార్జి ఇనుముల నరసయ్య మాదిగ లు డిమాండ్ చేశారు. మంగళవారం డివిజన్ కేంద్రం లోని ఏసీపీకార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవ త్సరాల క్రితం జిల్లాలోని స్టేషన్ ఘణపుర్ మండలంలో ని తాటికొండ గ్రామం మహోదయ గ్రామైక్య సంఘం నిర్వహణలో ఎలాంటి ఆధారం లేకుండానే అవినీతి జరిగిందని ఏపిఎం కవిత తప్పుడు ఆడిరిపోర్టు ఇవ్వ డంతో వివోఏగా చాడ సునీతను అక్రమంగా కుట్రపూరితంగా తొలగించారని వారు ఆరోపించారు.ఈ విష యంలో సునీత తనపై మోపిన ఆరోపణలు మూడు సార్లు మూడు రకాలుగా ఫ్రాడ్ జరిగిందని లేఖలు పంపించిన దానిలో నిజంలో లేదన్నారు. ఎలాంటి రికార్డ్స్, బ్యాంకు స్టేట్మెంట్స్,ఎలాంటి ఆధారం లేకుండా చేసిన తప్పుడు లెక్కలపై విచారణచేయించాలనిఅప్ప టి డిఆర్డిఏ పిడిని ఇతర అధికారులను ఎన్నిసార్లు కలి సి మొరపెట్టుకున్న పట్టించుకోలేదు,నిర్లక్ష్యంచేశారన్నారు. ఈ విషయంలో ఆర్టిఐ ద్వారా సంఘం యొక్క ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే పుస్తకాలను ఒక ప్రైవేట్ ఆడిట్ కంపెనీతో తనిఖీలు చేసిన ఎలాంటి అవకతవకలు జరగలేదని నిర్ధారించారు, ఈ రిపోర్టు పట్టించుకోకుండా ఒక దోషులా చిత్రీకరిస్తూ అవమా నాలు గురి చేసినారని అన్నారు. ఆ తరువాతనే ఈ విషయంలో సునీత పోరాటం చేస్తూనే న్యాయస్థానా న్ని ఆశ్రయించగా కోర్టు ఆదేశాలతో గత డిసెంబర్లో ఎఫ్ఐఆర్ ఏపిడి నిరుద్దీన్,ఏపిఎం కవిత, సిబిఓ ఆడిటర్స్ గోవర్ధన్ రెడ్డి మారపాక ఆనందం సమ్మక్క తదితరులపై నమోదు అయినదని వారు తెలిపారు.

## చిట్యాల్ క్లస్టర్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు



**నిర్మల్ రూరల్, డిసెంబర్3 (జనం సాక్షి) :** నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల గ్రామపంచాయతీ క్లస్టర్ సెంటర్ ను గ్రామపంచాయతీ జిల్లా ఎన్నికల పరిశీలకులు అయేషా మస్రత్ ఖానం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశీలకుల వెంట నిర్మల్ గ్రామీణ ఎంపీ ఓ కే.శ్రీనివాస్ గౌడ్,అధికారులు శంకర్, ఆంజనేయులు,కుమార్ తదితరులు ఉన్నారు

## బీఆర్ఎస్ నుండి మాహేశ్వరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిక



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్03 (జనంసాక్షి) :** నర్సాపూర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బిఆరెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ సర్పంచి రావుల నర్సయ్య, మంత్రి ప్రవీణ్ లు ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థుల గెలుపూకు కృషి చేయాలని సూచించారు ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జిల్లా కార్యదర్శి అర్జున్, మండల నాయకులు మహిపాల్, సాయన్న, రమేష్, గణేష్, ముత్యం తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిఖని గని రక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలి

వల్ల నష్టం జరుగుతుందన్నారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే లాంగ్ స్టాండింగ్ లో పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలని, సింగరేణి కంపెనీలో లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో బెల్ట్ ఎరెక్షన్ అనుభవం ఉన్న అధికారులను తక్షణమే తీసుకోరావాలని, సరిపడు మెటీరీయల్ సప్లయ్ చేయాలని, శాంతిఖనిగనిలో ఒక టన్నుకు ఉత్పత్తి అయ్యే ఖర్చును తగ్గించే విధంగా అధికారులు కార్మికులు కృషి చేయాలని అన్నారు. మెకానైజేషన్ గనులలో ఉత్పత్తిలో భాగస్వామ్యం మెకానైజేషన్ అధికారులదే ఉంటుందని,మైనింగ్ అధికారులు సాధారణ అజామాయిషీ మాత్రమే చేయాలన్నారు. గనిలో సౌత్ సెక్షన్ లో పని స్థలాలను ఏర్పాటు చేసుకొని నాలుగు ఎస్డిఎల్ యంత్రాలను ఏర్పాటు చేసి యాజమాన్యమే కార్మికులకు ఉత్పత్తి తీసుకోరావడానికి ప్రయత్నం చేయాలన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**డీసీపీ రాజమహేంద్ర నాయక్**



**పాలకుర్తి, డిసెంబర్ 03(జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ ఎన్నికలను అధికారులు ప్రశాంతగా నిర్వహించాలని జనగాం డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పాలకుర్తి, చెన్నూరు, వల్మిడి క్లస్టర్ల నామినేషన్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే నామినేషన్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు సహకరించాలని సూచించారు. ఎలాంటి గొడవలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఏసీపీ అంబటి నరసయ్య. సీఐ జానకిరామ్ రెడ్డి. ఎస్సై లు పవన్ కుమార్. లింగారెడ్డి. తదితరులున్నారు.